ప్రజాశక్తి

శుక్రవారం 9 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కోలాహలంగా చంద్రబాబు పర్యటన

పొన్నూరులో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

- స్పందన చూసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి నిద్రపట్టదని ఎద్దేవా
- ఎమ్మెల్యే కిలారు రోశయ్య లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు పొన్నూరు నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు గురువారం అడుగడుగునా ఘన స్వాగతం పలకగా నియోజకవర్గంలో ఆయన పర్యటన కార్యకర్తల కోలాహలం మధ్య ఉత్సాహంగా సాగింది. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడు పెదకాకాని నుంచి ర్యాలీగా పొన్నూరు వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు పెదకాకాని రాగా రాత్రి 8 గంటలకు పొన్నూరు చేరుకున్నారు. ర్యాలీలో వాహనాలు భారీగా పాల్గొనగా ఒక దశలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నారాకోడూరు, పొన్నూరు సభలకు భారీగా జనం హాజరవగా పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో 8 గంటల నుండి 9 గంటల వరకు చంద్రబాబు ప్రసంగించారు. తన పర్యటనకు ప్రజలు ఊళ్లకు ఊళ్లు కదిలి వస్తున్నారని, యువత, మహిళలు, యువతులు సైతం రోడ్డుమీదకు వచ్చి స్వాగతం పలికారని, వారందరికీ తాను రుణపడి ఉంటానని చంద్రబాబు అన్నారు. తనకు పొన్నూరు కొత్త కాదని, అనేకసార్లు ఇక్కడికి వచ్చానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఏడుసార్లు టిడిపి గెలిచినట్లు ప్రస్తావించారు. 'నేను సినిమా యాక్టర్‌ను కాదు.. నా సినిమా రిలీజ్ కాలేదు.. అయినా జనం ఇంత భారీగా రావడం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతకు అద్భుత స్పందన' అని అన్నారు. ఈ మీటింగ్ చూసి సైకో జగన్‌మోహన్‌రెడ్డికి నిద్రపట్టదని, మంత్రులను పంపి తిట్టిస్తాడని వ్యాఖ్యానించారు.

ధరలన్నీ పెరిగాయని, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకులు, మద్యం రేట్లు, ఇంటి పన్ను అన్నీ పెంచారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. జగన్ రూ.10 పడేసి.. అవి మనవే అని చూసుకునే సరికి రూ.10 వేలు కొట్టేస్తున్నాడనీ ఎద్దేవా చేశారు. 'జగన్ ఒక అమూల్ బేబీ.. జగన్ ఎందుకు అమూల్‌ను తెచ్చాడు? అమూల్ డెయిరీ తెచ్చి రాష్ట్ర అస్తులు రాసిస్తున్నాడు.. సంఘం .

2 లో

తెనాలి మండలంలో కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరు

రైతు గుండెలో తుపాను

నేడు, రేపు జిల్లాలో భారీ వర్షాలు? - పంటనష్టం వాటిల్లే అవకాశం

తెనాలి మండలంలో యంత్రంతో కోసిన పొలాలు పక్కనే కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారి గుంటూరు, పల్నాడు జిల్లాలపై ప్రభావం ఉంటుందన్న వాతావరణ హెచ్చరికలు రైతుల్లో అలజడి సృష్టిస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో

2లో

సోషలిజానిదే భవిష్యత్

విజయలక్ష్మి సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

వార్త మెయిన్‌లో

వినుకొండ మండలం వెంకుపాలెం శివారులో వేస్తున్న అనధికార వెంచర్

4 లో

పుట్టగొడుగుల్లా వెంచర్లు..!

- వేల ఎకరాల్లో అనధికారికంగా ప్లాట్లు - ఆక్రమిత జాబితాలో ప్రభుత్వ భూములు, ఎన్ఎస్‌పి పంట కాల్వలు, పెట్రోలియం గ్యాస్‌పైప్‌లైన్ స్థలాలు
- ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్లల్లో గండి

షెడ్డు కార్మికులకూ నేతన్ననేస్తం

- అమలు కోసం 15న ఏడీ కార్యాలయం వద్ద ధర్నా
- చేనేత రంగం మనుగడనే దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు
- 11 రకాల చేనేత రిజర్వేషన్లు అమలు చేయాలి
- కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి
- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం

సమావేశంలో మాట్లాడుతున్న పి.బాలకృష్ణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

షెడ్డు కార్మికులకూ 'నేతన్న నేస్తం' అమలును డిమాండ్ చేస్తూ 15న ఏడీ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో చేనేత కార్మికులంతా పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ

2లో

మలాలా ఆదర్శంగా చదవండి

- పట్టుదలతో కృషి చేస్తే విజయం
- పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఉద్బోధ
- వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

మెటీరియల్‌ను విద్యార్థులకు అందిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మలాలా యూసఫ్‌జాయ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థీ బాగా చదువుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఎల్.ధనలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో 10వ తరగతి విద్యార్థులకు 11 పేపర్లు ఉండేవని, తర్వాత 7 పేపర్లుగా మార్చగా ప్రస్తుతం 6 పేపర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల స్టడీ మెటీరియల్ అందించడం కోసం జిల్లా పరిషత్

2లో

మలాలా ఆదర్శంగా చదవండి

(మొదటి పేజీ తరువాయి)

చైర్‌పర్సన్‌తో చర్చించి ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో 36 వేల మందికి అందించామని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాని సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలన్నారు. ప్రస్తుత పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ కలెక్టర్ కావటానికి చిన్నతనం నుంచే ఎంతో కష్టపడడ్డారని, ఎనిమిదిసార్లు ప్రయత్నించినా పట్టువదలకుండా కృషి చేసే 9వ ప్రయత్నంలో విజయం సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తి విద్యార్థులందరూ అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 4 వేల ట్రిబుల్ ఐటి సీటుల ఉన్నాయని, పదో తరగతిలో 550 మార్కులు వస్తే సీటు సాధించొచ్చని వివరించారు. అందుకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. స్టడీ మెటీరియల్‌ను సమకూర్చిన తగరం ఆనంద్‌కుమార్, సహకరించిన యుటిఎఫ్ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి, నాయకులు జమాల్, శ్రీనివాసరావు, వి.నాగేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు అలీంబాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ నిహారిక, తదితరులు

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారానే ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ వై వి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో పాఠశాల భవన ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ఆటపాటలతో ... క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో విద్యను అభ్యసించాలని అన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రతిభను, నైపుణ్యాలను పెంచే విధంగా పాఠశాలలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ నిహారిక, ఆళ్ళ శ్రీకాంత్ రెడ్డి, స్కూల్ ఇంచార్జ్ శైలజ, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పగలే వీధీ లైట్లు వెలుగుతున్నాయ్..!

ప్రజాశక్తి- పెదకూరపాడు

పట్టపగలే గ్రామాల్లో వీధి దీపాలు వెలుగుతున్నాయని దీనికి కారణం ఎవరని సర్పంచులు, ఎంపీటీసీలు విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. గురువారం మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయతీలకు భారీగా బిల్లులు వస్తున్నాయని, అధికారులు వీధిలైట్లు నిర్వహణ కూడా చేయరా అని ప్రశ్నించారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల వరకు ప్రతిరోజు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఓపిఆర్‌డి పూర్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీరయ్య, ఎండిఓ నరసింహారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రైతు గుండెలో తుపాను

(మొదటి పేజీ తరువాయి)

వరి సాగవగా నాలుగు లక్షల ఎకరాల్లో పైరు కోతలకు సిద్ధంగా ఉంది. ఈ దశలో తుపాను రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గురువారం తీర ప్రాంతంలో జల్లులు పడ్డాయి. వర్షం వల్ల వరి, పత్తి, మిర్చి రైతులు చేతికి అందివచ్చే ఉత్పత్తులు నీటిపాలు అవుతాయని కంగారు పడుతున్నారు. ఒకేసారి ఎక్కువ మంది రైతులు ఈ వారం రోజుల్లో కోతలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈదురు గాలితో కూడిన భారీ వర్షాలు కురిస్తే వరి పైరు నెలవాలి గింజలు దెబ్బ తింటాయి. ఇప్పటికే కొంత మంది రైతులు వరి కోసి నూర్పిడి చేశారు. ఆర బెట్టుకునే అవకాశం లేక అయిన కాడికి మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. కొంత మంది రైతులు కోసి కుప్ప వేస్తున్నారు.

మరోవైపు మెట్ట ప్రాంతంలో సాగు చేసిన పత్తి పంట వర్షాలకు దెబ్బతిని పూత పిందె రాలిపోయి తీయడానికి సిద్ధంగా ఉంది. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేల పాలవుతుంది. ఇప్పటికే కొన్నేళ్లుగా వస్తున్న నష్టాల నేపథ్యంలో ఈ ఏడాది పత్తి సాగుపై రైతులు ఆచితూచి సాగు చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాలలో 4.50 లక్షల ఏకరాల్లో పత్తి సాగు చేశారు. పత్తి తడిసిపోవడం వల్ల ఇప్పటికే క్వింటాళ్‌కు రూ.2 వేల వరకు నష్టం వచ్చింది. మిర్చి పంట కొన్ని ప్రాంతాల్లో కోతలకు సిద్ధంగా ఉండగా కొన్ని ప్రాంతాల్లో ఎదుగుదల దశలో ఉంది. ఇపుడు భారీ వర్షాలు కురిస్తే పంట ఉరకెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మెట్ట ప్రాంతంలో సాగుచేసిన కంది, మినుము, పెసరతో పాటు ఇతర పంటలూ మరో రెండు వారాల్లో కోతలకు సిద్ధం అవుతున్నాయి. ఈ సమయంలో భారీ వర్షాలు కురిస్తే పంట చేతికందకుండా నేలపాలు అవుతాయని రైతులు చెబుతున్నారు.

కోలాహలంగా చంద్రబాబు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

డెయిరీ రైతులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాడు' అని ధ్వజమెత్తారు. అమూల్ బేబీ జాగ్రత్త.. మిమ్మల్ని బంగాళాఖాతంలో కలిపివేస్తాం.. అన్నారు. క్లైమోర్ మైన్స్‌కు భయపడని తాను జగన్ పెట్టించే తప్పుడు కేసులకు భయపడతానా? అని ప్రశ్నించారు. ధూళిపాళ్ల నరేంద్రను తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపినట్లు అందర్నీ జైలుకు పంపాలని చూస్తున్నాడని ఆరోపించారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలాడి అని.. ఆయన చిట్టా కూడా బయటపెడతామని వ్యాఖ్యానించారు. ఎవర్నీ వదిలిపెట్టను.. ఉతికి ఆరేస్తా.. అని చంద్రబాబు అన్నారు.

గుంటూరు ఛానల్ అభివృద్ధికి రూ.325 కోట్లను తమ ప్రభుత్వం ఇస్తే ఆ పనులు ఆపేశారని, గుంటూరు – బాపట్ల రోడ్డులో కొమ్మమూరు సాగునీటి కాల్వపై కొత్త వంతెనకు రూ.30 కోట్లు ఇస్తే దాన్నీ నిర్మించలేదని విమర్శించారు. పొన్నూరు ఎమ్మెల్యే మట్టి, కంకర, భూములు, బార్లు, వెంచర్లు చివరికి బ్లీచింగ్ కొనుగోళ్లలో కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. పొన్నూరు నియోజకవర్గం అంటేనే అధికారులు హడలిపోతున్నారని, ఇప్పటికే 30 మందిని సస్పెండ్ చేయించారని, మరో అధికారి సెలవులో వెళ్లిపోయారని, అక్రమాలకు సహకరించకపోతే అధికారులపై ఒత్తిళ్లు, వేధింపులు చేస్తున్నారని దుయ్యబట్టారు. చేబ్రోలు పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున గ్రావెల్ అక్రమ మైనింగ్‌కు ఎకరానికి రూ.30 లక్షల మామూలు లేదా తవ్వకాల్లో భాగస్వామ్యం ఇవ్వాల్సిందే అనేలా ఎమ్మెల్యే తీరుందని విమర్శించారు. ఎక్కడ లే అవుట్ వేసినా ఎకరానికి రూ.10 లక్షలు కప్పం ఎమ్మెల్యేకు కట్టాల్సిందేనని, ఇటీవల ఇచ్చిన బార్ లైసెన్స్‌లకు రూ.20 లక్షల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా పొన్నూరును మార్చిన ఘనుడు ఈ ఎమ్మెల్యే అని ధ్వజమెత్తారు. రేషన్ మాఫియా నుంచి నెలకు రూ.10 లక్షల ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. సభలో మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాల నరేంద్రకుమార్, తెనాలి శ్రావణ్‌కుమార్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాయకులు కోవెలమూడి రవీంద్ర, నజీర్ అహ్మద్, మాకినేని పెదరత్తయ్య, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని దీనికి అనుగుణంగా ప్రభుత్వ వైద్యశాలల్లో పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై అవగాహన పెంచాలని హస్పిటల్‌అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక లింగంగుంట్ల పరిధిలో డాక్టర్ వైయస్సార్ జిల్లా 200 పడకల వైద్యశాలలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హాస్పిటల్‌లోని రికార్డులను, సమయపాలనను, రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. వివిధ వైద్య విభాగాలకు కావాల్సిన పరికరాలు, సదుపాయాలపై ఆరా తీశారు.ప్రసూతి విభాగంలో కాన్పుల సంఖ్య పెరిగేలా చూడాలని అత్యావసర సేవల బలోపేతం చేయాల్సిన అంశాలపై సూపరింటెడెంట్ రంగారావుతో, అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించారు. హాస్పిటల్‌లో పర్యటించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలు అందుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని రోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ అంకితభావంతో సేవలు అందించాలని కోరారు.

వైద్యశాలలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

మొక్క జొన్న పంట క్షేత్ర స్థాయి పరిశీలన

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారులు

ప్రజాశక్తి-నరసరావుపేట

వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు మేరకు పంట సాగు చేపట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ మురళి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో సాగవుతున్న మొక్కజొన్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇప్పటికే 21 వేల ఎకరాలలో మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారని రబీ సీజన్లో మొక్కజొన్న పంట సాధారణ విస్తీర్ణం కన్నా సాగు చేస్తున్నారని మొక్కజొన్నల దిగుబడి,ధర ఆశాజనకంగా ఉండటంతో మొక్కజొన్న సాగు వైపు రైతులు ముగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. గత రబీ సీజన్లో 18,320 ఎకరాలలో మొక్కజొన్న సాగు కాగా ఈ ఏడాది 50 వేల ఎకరాల వరకు సాగవుతుందని అంచనా వేశామన్నారు.ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలలో మొక్కజొన్న విత్తనాలు సాగుకు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు అందజేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో పరిధిలో సాగవుతున్న విస్తీర్ణం దృష్ట్యా విత్తనాలు ఎరువుల నిల్వలు కొరత గురించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వి. నరేంద్రబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని, స్వయం సహాయ సంఘాల ద్వారా అందజేస్తున్న బ్యాంక్ రుణాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తాడికొండ ఎమ్మెల్యే,వైసిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. గురువారం గుంటూరులోని ఎమ్మెల్యే శ్రీదేవి కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళలు బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న పథకాలు గురించి ఆరా తీశారు.

షెడ్డు కార్మికులకూ నేతన్ననేస్తం

(మొదటి పేజీ తరువాయి)

మేరకు తీర్మానాన్ని సత్తెనపల్లి చేనేత సొసైటీలో గురువారం నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమోదించారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివదుర్గారావు అధ్యక్షత వహించగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవునికి నాగరికత నేర్పిన రంగం చేనేత రంగమని, ఆ రంగానికే నిధులు కేటాయించకుండా చేనేత మనుగడను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, కేంద్ర బడ్జెట్లో రు.5 వేల కోట్ల, రాష్ట్ర బడ్జెట్లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 11 రకాల రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. చేనేత కార్మికులందరికీ 'నేతన్న నేస్తం' పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. శివదుర్గారావు మాట్లాడుతూ సహకార సంఘాలకు చెల్లించాల్సిన పావలా వడ్డీ, రిబేట్, యారన్ సబ్సిడీ, త్రిఫ్ట పండును వెంటనే విడుదల చేయాలని కోరారు. సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం మాట్లాడుతూ పనుల్లేక చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, సంహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా పనులు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు బి.పానకాలు, జి.ఏసురత్నం, టి.నాగలక్ష్మి, వి.చిన్నదెబ్బయ్య, పి.ప్రభాకర్‌రావు, ఎం.బాబురాజు, చిన్నం నాగభూషణం, బి.దానియేలు, ఫణిదం చేనేత సహకార సంఘం కార్మికులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు..

ఆరితేరిన యువదొంగ

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ, వెనుకవరుసలో ముసుగులో నిందితుడు

ప్రజాశక్తి-తెనాలి

నిండా రెండు పదుల వయసుకూడా లేదు. అయితేనేం దొంగతనాల్లో ఆరితేరిపోయాడు. వివిధ రకాల హావభావాలతో మనుషులను నమ్మించి, వారిని ఏమార్చి సునాయాసంగా వస్తువులు,వాహనాలు దోపిడీ చేయటమే వృత్తిగా మలుచుకున్నాడు. ఎట్టకేలకు పట్టణ వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడిన నిందితుడి వివరాలను గురువారం విలేకరుల సమా వేశంలో డిఎస్పీ కె.స్రవంతిరాయ్ వెల్లడించారు. గుంటూరు రామిరెడ్డి తోటకు చెందిన యువ కుడు సయ్యద్ బషీర్ వయసు 20 సంవత్సరాలే. నేరాల చిట్టా మాత్రం పెద్దదే. జల్సాలకు అలవాటు పడిన బషీర్ దొంగ తనాన్ని వృత్తిగా మలుచుకున్నాడు. సెప్టెంబర్ 10న విజయవాడలో చేతికి బ్యాండేజి వేసుకుని, తనకు చెయ్యి బాగాలేదంటూ స్కూటర్‌పై వెళుతున్న వ్యక్తిని ఆపి లిఫ్ట్ అడిగాడు. ఓ మందుల షాపు సమీపంలో వాహనాన్ని అపించి, తన వాహనం షాపు ముందుందని, చేయి సహ కరించదని, ఓ తాళం ఇచ్చి వాహనాన్ని తెమ్మ న్నాడు. అతను వాహనం వైపు వెళ్ళగానే లిఫ్టి చ్చిన వాహనంతో ఉడాయించేశాడు. అలాగే, అదే నెల 25న చీరాలలో నడుచుకుంటూ వెళుతున్న యువకుడిని ఆపి టైమ్ అడిగాడు. అతనితో మాటలు కలిపి అతని దృష్టి మరల్చి మెడలో గొలుసు లాక్కుని పరారయ్యాడు. అక్టోబర్ 2న తెనాలిలో ఓ పానిపూరి బండివద్ద టిఫిన్ చేస్తున్న యువకుడు బిల్లు చెల్లించే క్రమంలో నగదు కిందపడిందని నమ్మించి, కిం దకు వంగిన అతని మెడలో గొలుసును లాగే శాడు. ఇలా దొంగిలించిన స్కూటర్, బంగారు ఆభరణాలను విక్రయించేదుకు గురువారం బషీర్ తెనాలి వచ్చాడు. అప్పటి కే బషీర్ కదలి కలపై నిఘా ఉంచిన వన్‌టౌప్ సిఐ కె.చంద్ర శేఖర్, ఎస్ఐ డేవిడ్‌రాజు, ఏఎస్ఐ రత్నరాజు సిబ్బందితో సహా వెళ్ళి కబేళా వద్ద బషీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి స్కూటర్, రెండు గొలుసులు, వివిధ కంపెనీలకు చెందిన 14 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసు కున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 5.40 లక్షలు ఉంటుందని, నిందితుడిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు డిఎస్పీ చెప్పారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ, ఎస్ఐ, ఏఎస్ఐతో పాటు హెడ్ కాని స్టేబుల్ ఎం.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ శ్రీని వాసరావును డిఎస్పీ అభినందిం చారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	24,309
మిర్చి ఎగుమతి :	24,986
మిర్చి నిల్వ :	10,489

మిర్చి ధరలు

	రూపాయలలో
334	12,000 - 26,000
నెం.5	22,000 - 22,000
273	18,000 - 25,000
341	10,000 - 24,000
4884	15,000 - 19,000
సూపర్ 10	12,500 - 12,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 22,500
బడిగి	10,500 - 26,000
దేవనూరు డీలక్స్	12,000 - 25,000
తాలుకాయలు	4,500 - 14,000
ఎసి	
334	10,000 - 27,000
నెం.5	22,500 - 22,500
341	12,000 - 20,000
4884	17,000 - 17,500
తేజ	7,500 - 20,000
బడిగి	17,000 - 22,000
తాలుకాయలు	5,000 - 10,000

టీడీపీ నాయకుల చెంతకు కోడెల విగ్రహం

ప్రజాశక్తి-ఈపూరు: తహశీల్దార్ ఆధీనంలో ఉన్న మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద రావు విగ్రహాన్ని తమకు అప్పగించాలని మండల టిడిపి నాయకులు తహసిల్దార్ సిహెచ్ విజయజ్యోతి కుమారిని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఇని మెల్లలో ఆగస్టు నెలలో విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో జరిగిన వివాదంలో ఆవిగ్రహాన్ని పోలీ సుల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయా నికి తరలించారు. ఈ క్రమంలో గురువారం టిడి పి నాయకులు ఆమెను కలిసి విగ్రహం అప్ప గించాలని కోరారు. వెంటనే స్పందించిన ఆమె, విగ్రహాన్ని టిడిపి నాయకులకు అప్పగించారు.

రాష్ట్ర స్థాయి బాలుర త్రో బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్కూల్ గేమ్స్ అండర్ 19 ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా త్రోబాల్ బాలుర జట్టు ఎంపిక స్థానిక ప్రగతి హై స్కూల్‌లో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో విశాఖ పట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని డాక్టర్ లయన్ మక్కెన అచ్చయ్య తెలిపారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.48/2022

బిట్వీన్:
ఉద్దరగిరి వెంకటేశ్వర్లు ...పిటీషనర్
మరియు
1.చీదెళ్ల ప్రసాదు 2.షేక్ హుస్సేన్
3.కూకట్ల కోటేశ్వరరావు 4.గుండా ఉమాశంకర్
5.యాగంటి శ్రీనివాసరావు 6.యారం ఈశ్వరరెడ్డి
7.ఇరుగంటి పెద నాసరాచారి
8.ఇరుగంటి చిన నాసరాచారి
9.ఇరుగంటి ఆదిలక్ష్మి 10.మల్లెం సుబ్బారావు
11.ఓబులశెట్టి కోటేశ్వరరావు
12.దామా వెంకటరమణ13.పేరుపోగు వెంకటప్రసాద్
14.షేక్ బాలసైదులు 15.చల్లా ప్రసాదు
16.శ్రీ వెంకటేశ్వర ఆటో ఫైనాన్స్ మాచర్ల
...రెస్పాండెంట్లు

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై పిటీషనరు తనను ఇన్‌సాల్‌వెంటుగా డిక్లేర్ చేయమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసి యున్నాడు. కావున తెలియజేయటమైనది.

బై ఆర్డరు ఆఫ్ కోర్టు

పిడుగురాళ్ల ఇట్లు
9-12-2022. **డి.చెన్నయ్య,**
పిటీషనరు తరపున అడ్వకేటు,
పిడుగురాళ్ళ, సెల్:9440214833.

Notice(Order-21 Rule 66)
IN THE COURT OF THE HON'BLE IV ADDL.SENIOR CIVIL JUDGE::GUNTUR
E.P.No:276/2019 in O.S.No:677 /2015

Between:
Kusam Nagi Reddy ....D.H.R
AND
Pujala Samba Siva Rao & Another ...J.D.R's

To,
J.D.R.No-1: Pujala Samba Siva Rao, S/o.Venkateswarlu,
J.D.R.No-2: Pujala Venkata Ramana, W/o.Samba Siva Rao,
Both are R/o.Challavaripalem(Vil), Ankireddy Palem Sivaru, Guntur Rural Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.పి లో డిగ్రీ హోల్డర్ వేలం నిమిత్తం దరఖాస్తు దాఖలు చేసినందున, జె.డి.ఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచు న్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 27-12-2022న ఉ.గం.10-30 ని॥లకు పై తెలిపిన కోర్టు నకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-12-2022

మన్నవ శ్రావణ్ కుమార్,
డి. హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
4/19 బ్రాడీపేట, గుంటూరు.
సెల్: 9440260814.

IN THE COURT OF HON'BLE II ADDL. CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P.NO.239 OF 2022

BETWEEN:
Smt.Gulgari Kamshamma. and Others. ...Petitioner
AND
Koteshwar Rao Dhonddula and Others. ....Respondent

To,
1 Koteshwara rao Dhonddula,S/o. Guruvaiah,A/a:58 Years,Occ:Lorry driver R/o.Sattenapally,Guntur Dist. R1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 15/12 /2022.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.P.Shekar Goud,
Advocate
Plot No.80,2 nd Floor,
H.No.11-14-289,Sri Nagar Colony,
Hyderabad.

దస్తావేజులు పోయినవి

నా యొక్క స్థిరాస్తి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.879/1986రు చిలకలూరిపేట స.రి. కార్యాలయములో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు కాగితాలు తీసుకొని చిలకలూరిపేటలోని నా నివాసము నుండి ద్విచక్రవాహనముపై నరసరావుపేట లోని ఆర్.డి.వో. కార్యాలయమునకు వెళ్ళు క్రమములో నరసరావుపేట పట్టణములోని ఎంఎల్ఏ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి ఆసుపత్రి వద్ద ఆగి టీ త్రాగుచుండగా ద్విచక్రవాహనములో ఉంచిన దస్తావేజులు కనిపించ లేదు. దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింది అడ్రసు నందు తెలుపగలరని మనవి.

షేక్ బుడే, తండ్రి మదార్‌షరీఫ్,
డోర్ నెం.32-670, సుభానినగర్,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.
సెల్.9603564648.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో..
I.P. NO. 42/2022

దండె పద్మ.. ... పిటిషనర్.
V/S
1) రావిళ్ల శ్రీనివాసులు.
2) రావిళ్ళ రాజేశ్వరి @ తారా చౌదరి
.... రెస్పాండెంట్లు.

జనరల్ నోటీసు.

ఇందలి 1 వ రెస్పాండెంట్ ఇందలి పిటిషనర్‌కు ఇవ్వవలసిన బాకీలు చెల్లించకుండా తన యొక్క ఆస్తులను లాలూచీగా ఇందలి 2 వ రెస్పాండెంట్ పేర ఆస్తులు అన్యాక్రాంతం చేయుచుండగా ఇందలి పిటిషనర్ 1వ రెస్పాండెంట్ ను ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని పై నెంబర్ IP.42/2022 న క్రెడిటార్ ఐపి దాఖలు చేయగా, ఎవరికైనను అభ్యంతరములు ఉన్న ఎడల ది. 28-12-20222 వ తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసిందిగా ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా. 28-12-2022.
నరసరావుపేట అడిషనల్ సబ్ కోర్ట్.

ఇట్లు.
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
పిటీషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా

మహారాజశ్రీ 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తెనాలి
ఓ.యస్.నెం.550/2020

బిట్వీన్:
మండవ సాంబశివరావు ...వాది
మరియు
సుంకి శ్రీధర్ ...ప్రతివాది

టు,
సుంకి శ్రీధర్, తండ్రి రాములు, డోర్.నెం. 1-100/1, తాడిగడప సెంటర్, పోరంకి.

పై నెంబరు దావాలో ప్రతివాది కోర్టువారు పంపిన నోటీసులను తీసుకొనక త్రిప్పి పంపుచున్నందున కోర్టువారు ప్రతివాదికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున పై దావాలో ప్రతివాది ది.04-01-2023న ఉదయం 10-30గం॥లకు పై కోర్టునందు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కాని హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా:04-01-2023

యస్.బి.శివ
వాది తరపు అడ్వకేట్

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.47/2022

బిట్వీన్:
షేక్ మస్తాన్‌వలి ...పిటీషనర్
మరియు
1.జోగిపర్తి ఆంజనేయులు 2.త్రిపురమల్ల రామయ్య
3.చల్లగుండ్ల నరసింహారావు
4.కన్నెబోయిన గోవిందయ్య 5.యక్కల వెంకయ్య
6.వేముల బసవయ్య 7.గార్లపాటి కోటయ్య
8.కట్టెల షేక్ మీరాసాహెబ్
9.పెన్నం శ్రీనివాసరావు 10.షేక్ సుభాని
11.శెట్టుపల్లి భీమయ్య 12.పన్నెం కోటేశ్వరమ్మ
13.షేక్ నన్నెసాహెబ్ 14.షేక్ జిలాని
15.నీణావత్ రుక్మాబాయి
16.పద్మావతి చిల్లీస్ ట్రేడర్స్ రిప్రజెంట్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ కె.అమరలింగయ్య
...రెస్పాండెంట్లు

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై పిటీషనరు తనను ఇన్‌సాల్‌వెంటుగా డిక్లేర్ చేయమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసి యున్నాడు. కావున తెలియజేయటమైనది.

బై ఆర్డరు ఆఫ్ కోర్టు

పిడుగురాళ్ల ఇట్లు
9-12-2022. **డి.చెన్నయ్య,**
పిటీషనరు తరపున అడ్వకేటు,
పిడుగురాళ్ళ, సెల్:9440214833.

ప్రకటన

ఆన 2022వ సం॥ డిసెంబర్ నెల 07వ తారీకున నా క్లయింటు శ్రీ దామర్ల గంగాధరరావుగారి కుమారుడు తులసీరామ్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

నా క్లయింటు గుంటూరుజిల్లా, మంగళగిరి భార్గవపేట వాస్తవ్యులైన శ్రీ గుంటి రాధాకృష్ణమూర్తి గారి కుమారుడు ప్రకాష్‌గారిపై తనకు రావలసిన బాకీ నిమిత్తము మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ఓ.యస్. 77/2022 దావాను దాఖలు చేసి, సదరు దావాలో ఐ.ఎ.నెం. 876/2022 ద్వారా ప్రతివాది అయిన గుంటి ప్రకాష్ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలాస్థిపై కండిషనల్ అటాచ్‌మెంట్‌ను పొందియున్నారు. పై విధముగా అమలులో వున్న సదరు కోర్టువారి ఆర్డరును తెలియజేయకుండా ప్రతివాది షెడ్యూలు దాఖలా ఆస్థిపై విక్రయ లావాదేవీలు చేయుటకు ప్రయత్నించునట్లుగా నా క్లయింటుకు తెలియవచ్చినది. కావున ఈ దిగువ షెడ్యూలాస్థిపై ఎవరైననూ, ఏ విధమైన లావాదేవీలు జరిపిననూ సదరు లావాదేవీలు కోర్టువారి అటాచ్‌మెంట్ ఆర్డరుకు లోబడి ఉండునని అందుకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు:- గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, మంగళగిరి పట్టణంలో రీ.సర్వే నెం. 206/1రులో, పాత డోర్ నెం. 6-27, ప్రస్తుత డోర్ నెం.8-277గా కలిగిన 3 ఫ్లోర్లుగా గల భవంతికి హద్దులు : అయిటమ్ నెం.1-తూర్పు: బజారు-30.6 అ.లు, దక్షిణం : గౌరి సత్యనారాయణగారి ఇల్లు స్థలము - 31.9 అ.లు, పడమర : జి.వి.శ్రీనివాసావు గారి దిగుబాటి ఆస్థి, ఉత్తరం : కాకి వీర్రాజుగారి గోడ-32.3 అ.లు ఈ హద్దుల మధ్య 108.4 చ.గ.లు మరియు అయిటమ్ నెం.2 - తూర్పు : గుంటి ప్రకాష్ గారి స్థలము-30.6 అ.లు, దక్షిణం: గౌరి సత్యనారాయణగారి ఇల్లు, స్థలము-37.6 అ.లు, పడమర: బజారు-30.6 అ.లు, ఉత్తరం : గంగోత్రి ఉదయకుమార్‌గారి స్థలం కొంత మరియు కాకి వీర్రాజుగారి గోడ కొంత-37.9 అ.లు ఈ హద్దుల మధ్య 127.5 చ.గ.లు వెరశి 2 అయిటమ్‌ల మొత్తము 235.9 చ.గ.లు అందలి యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా

తేది: 07-12-2022
విజయవాడ

సి.యస్.యస్.ఆర్.వేణుగోపాల్,
అడ్వకేట్,
26-20-15, 2వ ఫ్లోరు, స్వామీ వీధి,
గాంధీనగర్, విజయవాడ.
సెల్ : 98482 34515.

బహిరంగ వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P No. 192 / 2015 in OS No. 535 / 2009

బిట్వీన్:
1)బోరుకాటి రాఘవరాజు(డైడ్), 2)బోరుకాటి లక్ష్మీ రాజ్యం,భర్త.లేటు రాఘవరాజు, హిందువు, వయస్సు 60సం॥లు, గృహిణి, గంగానమ్మపేట, తెనాలిటౌన్, గుంటూరు జిల్లా. 3) దళపతిరావు ప్రసన్న లక్ష్మి, భర్త నాగ వెంకట శ్రీనివాసరాజు, తండ్రి.లేటు బోరుకాటి రాఘవరాజు, హిందువు, వయస్సు 42సం॥లు, గంగానమ్మపేట, తెనాలి టౌన్, గుంటూరుజిల్లా.
...డి. హెచ్.ఆర్స్

మరియు

1)మాతంగి వర్ధనము, భర్త.లేటు కాంతారావు, హిందువు, వయస్సు 57సం॥లు, గృహిణి, ఉడా ఆఫీసు ఎదురుగా, అమరావతి ఫ్లాట్స్, చెంచుపేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా, 2) మాతంగి అవినాష్, తండ్రి లేటు కాంతారావు, హిందువు, వయస్సు 34సం॥లు, విద్యార్థి, ఉడా ఆఫీసు ఎదురుగా, అమరావతి ఫ్లాట్స్, చెంచుపేట,తెనాలిటౌన్, గుంటూరుజిల్లా. 3) మాతంగి అమదీప్, తండ్రి లేటు కాంతారావు, హిందువు, వయస్సు 32సం॥లు,విద్యార్థి,ఉడాఆఫీసు ఎదురుగా, అమరావతి ఫ్లాట్స్, చెంచుపేట, తెనాలిటౌన్,గుంటూరు జిల్లా,4)మాతంగి సన్నీ, తండ్రి లేటు కాంతారావు, హిందువు, వయస్సు 31సం॥లు, ఉడా ఆఫీసు ఎదురుగా, అమరావతి ఫ్లాట్స్, చెంచుపేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా. 5) మాతంగి రాజేంద్ర కుమార్, తండ్రి లేటు నాగయ్య, హిందువు, వయస్సు.56 సం॥లు, ప్రభుత్వ ఉద్యోగి, డి.నెం.5-56-27, 1వ లైన్, కోబాల్ట్ పేట, గుంటూరు సిటీ,6) మాతంగి అప్పారావు, తండ్రి లేటు నాగయ్య, హిందువు, వయస్సు 56సం॥లు, ప్రభుత్వ ఉద్యోగి, డీ.వెం.5-56-27,1వ లైన్, కోబాల్ట్‌పేట, గుంటూరు సిటీ,7) మాతంగి జ్యోతి ప్రసన్న కుమార్, తండ్రి లేటు నాగయ్య, హిందువు, వయస్సు 47సం॥లు, డి.నెం.5-56-27, 1వ లైన్, కోబాల్ట్‌పేట, గుంటూరు సిటీ.

పైనెంబరు ఇ.పి. జె.డిఆర్స్ తాలూకు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్థి దావా బాకీ క్రింద మార్టిగేజ్ కాబడినది. సదరు స్థిరాస్థి మార్టిగేజ్‌లో ఉన్నందువలన, మార్టిగేజ్‌కులోబడి సదరు షెడ్యూలు దాఖలాస్థిని ది.**29-12-2022**న **ఉ॥గం॥10-30ని॥**ల నుండి పై కోర్టువారి ఎదుట బహిరంగంగా వేలంవేయబడును.కావున ఆసక్తి గల పాటదారులు వేలంపాటలో పాల్గొని పాడుకొన వచ్చును. కావున యావన్మందికి తెలియచేయడమైనది.

Schedule: Guntur Dt., Guntur Sub. Dt., GMC Area, Guntur City, D.No.22/A, an extent of 240-5/9Sq.Yds., Municipal Assessment No.5189 in D.No.5-56-27 of RCC Daba House with SC.No.25359 at Cobaldpet, 1st line is bounded by:**East:**Maddela Yesobu, **South:** Municipal Road,**West:**Maddela Yesobu,**North:** Jonnakuti Paramanandam Luther Augustin Milton. An extent of 240-5/9Sq. Yds. equivalent to 220.67 meters of RCC Daba House with SC No.25359 is within the boundaries.

డి. హెచ్.ఆర్. విలువ: 81,51,500/-, అమీన విలువ: 60,00,000/-
మార్కెట్ విలువ : 87,17,600/-
వేలం వాయిదా:ది.29-12-2022, ఫర్దర్ హియరింగ్ : 05-01-2023

యం.వి.వి. సత్యనారాయణ రాజు
డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్, డోర్.నెం.7-17-369/17ఎ,
5వ లైను, మల్లిఖార్జునపేట, గుంటూరు-2. సెల్: 9347379593

పుట్టగొడుగుల్లా వెంచర్లు..!

- వేల ఎకరాల్లో అనధికారికంగా ప్లాట్లు
- ఆక్రమిత జాబితాలో ప్రభుత్వ భూములు, ఎన్ఎస్‌పి పంట కాల్వలు, పెట్రోలియం గ్యాస్‌పైప్‌లైన్ స్థలాలు
- ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్లల్లో గండి

నరసరావుపేట మండలం ఉప్పలపాడు వద్ద అనధికార వెంచర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మున్సిపల్ పట్టణ కేంద్రాలకు నాలుగు కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలను మున్సిపాల్టీల్లో విలీనం చేస్తారనే ప్రచారంతో అనధికార వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలేమీ పాటించకుండానే పొలాలను ప్లాట్లుగా మార్చేస్తున్నారు. పట్టణాల్లో సొంత ఇల్లు, స్థలం ఉండాలనుకునేవారి అవసరాన్నో, ఆకాంక్షలనో ఆసరగా చేసుకుని రియల్ ఎస్టేట్ మాఫియా అక్రమార్జనకు తెగబడుతోంది.

ప్రధాన పట్టణ ప్రాంతాల నుండి వేసిన వెంచర్లకు ల్యాండ్ కన్వర్షన్ అనుమతులపై ఆయా డివిజన్ పరిధిలోని ఆర్డీవో కార్యాలయాలకు చలానాలు చెల్లించి ల్యాండ్ కన్వర్షన్ (భూ బదలాయింపు) అనుమతులు పొందని వెంచర్లు 5 వేలకు పైగానే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ల్యాండ్ కన్వర్షన్ చలనాలు చెల్లించకుండా వేసిన వెంచర్లకు లెక్కేలేదు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణాన్ని ఆనుకొని ఉప్పలపాడు, పెట్రువారిపాలెం, అన్నారం, ఇక్కుర్తి, రావిపాడు, అల్లూరివారిపాలెం, ములకలూరు, కోటప్పకొండ, రోడ్డు రొంపిచర్ల రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, గుంటూరు రోడ్లలో సుమారు 4 వేల ఎకరాల్లో అక్రమ వెంచర్లున్నట్లు తెలిసింది. వినుకొండ మున్సిపాల్టీతోపాటు సమీపంలోని వెంకుపాలెం, ఉప్పరపాలెం, నరగాయపాలెం, చాట్రగడ్డపాడు, కోటప్ప నగర్, విఠంరాజుపల్లి, చీకటిగలపాలెం గ్రామాల పరిధిలో సుమారు వెయ్యి ఎకరాల్లో అనధికారిక వెంచర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

మాచర్లలో సాగర్ రోడ్డు, గుంటూరు రోడ్డు, నరసరావుపేట రోడ్డుతోపాటు రాయవరం తదితర గ్రామాలు, పిడుగురాళ్ల, చిలకలూరిపేట పట్టణాలు, వాటికి సమీప గ్రామాల్లో అనుమతుల్లేకుండానే రియల్టర్లు వెంచర్లు వేశారని సమాచారం. పైగా రోడ్లు, డ్రెయినేజీలు, స్విమ్మింగ్ పూల్స్, ఆహ్లాదకరమైన వాతావరణంలో అంటూ ఆకర్షణీయమైన బ్రోచర్లతో ప్రచారం చేసుకుంటున్నారు. వ్యవసాయ భూమిని సెంట్లు పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేయించి కొనుగోలుదార్లను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మిన్నకుండడం వివిధ అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తోంది.

వెంచర్లు వేయాలంటే..

వ్యవసాయ భూమిని ఇళ్ల ప్లాట్లుగా మార్చాలంటే ల్యాండ్ కన్వర్షన్ అనుమతి తప్పనిసరి. లే అవుట్ ఫీజు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, భూ వినియోగ మార్పిడి అనుమతులు ఉండాలి. అనుమతులు వచ్చాక మొత్తం వెంచర్‌లో 10 శాతం స్థలాన్ని సామాజిక అవసరాలకు కేటాయిస్తూ ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయాలి. భూమి మార్పిడి చేశాక పట్టణ ప్రణాళిక అనుమతి తీసుకొని లే అవుట్లు వేయాలి. మున్సిపాల్టీ పరిధిలో అయితే 40 అడుగులు, మేజర్ పంచాయతీలైతే 33 అడుగులు వెడల్పుతో అంతర్గత రహదారులు తప్పనిసరిగా ఉండాలి. రియల్టర్లు ఇవేమీ పాటించపోవడం ఒకెత్తయితే దీని ద్వారా ఎకరాకు రూ.లక్ష వరకు ప్రభుత్వానికి నష్టం వస్తోంది.

పల్నాడు జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల మున్సిపాల్టీలతోపాటు గురజాల, పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రాలకు దగ్గర్లోని గ్రామాల్లో అనధికార వెంచర్లు వెలిశాయి. పొలాలను రియల్ ఎస్టేట్ మాఫియా తక్కువ ధరకు కొని ల్యాండ్ కన్వర్షన్, వెంచర్ అప్రూవల్ లేకుండానే అడుగులు, సెంట్లు రూపంలో పది రెట్లు అధికంగా విక్రయిస్తున్నారు.

ప్రభుత్వ భూములు, కాల్వల ఆక్రమణ

అక్రమ వెంచర్లలో ప్రభుత్వ భూములనూ ఆక్రమిస్తున్నారు. ఎన్ఎస్‌పి పంట కాల్వలు, హిందుస్తాన్ పెట్రోలియం గ్యాస్ పైప్‌లైన్ స్థలాలను వెంచర్లలో కలిపేసి రోడ్లు వేశారు. కొన్ని భూములనైతే రూ.కోట్లకు అమ్మేసుకున్నారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు వద్ద ఇటీవల వేసిన సుమారు 146 ఎకరాల వెంచర్లో 20 ఎకరాలపైగా ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కుర్తి వద్ద కొండపోరంబోకు భూమి సుమారు నాలుగున్నర ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు సమాచారం. రాయపాడు, పాలపాడు రోడ్డుతో పాటు పట్టణానికి దగ్గరలోని వెంచర్లలో ప్రభుత్వ భూములు, కాల్వలు ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తోంది. సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ, చిలకలూరిపేట పట్టణాలకు సమీప గ్రామాల్లోని వెంచర్లలో కాల్వలను ఆక్రమించడంతోపాటు ప్లాట్లుగా విక్రయించినట్లు సమాచారం. వీటన్నింటిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే రియల్టర్ల అక్రమాలకు అడ్డుకట్ట పడడంతోపాటు, సామాన్యులూ మోసపోకుండా ఉంటారని, ప్రభుత్వానికీ ఆదాయం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వినుకొండ మండలం వెంకుపాలెం శివారు వాగు వద్ద అనధికార వెంచర్

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు నందిగామ విద్యార్థులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం టి.సోమనాథ్ గురువారం తెలిపారు. నవంబర్ 24-26 తేదీల్లో మేడికొండూరు మండలం మందపాడులో నిర్వహించిన అండర్-14 బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపికల్లో తమ పాఠశాల విద్యార్థులు జి.వివేక, కె.కారుణ్య సి.హెచ్.గోపి ప్రతిభ చూపగా, అండర్-17 విభాగంలో పి.లింకన్ ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. నబంబర్ 30వ తేదీన బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెంలో నిర్వహించిన హాకీ ఎంపికల్లో అండర్-14 జిల్లా జట్టుకు ఎం.భవ్యశ్రీ, జి.నాగభరత్ కుమార్, ఎం.శివమణి, టి.బ్రెన్సిలిన్ ఎంపికయ్యారని తెలిపారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో బుధవారం నిర్వహించిన అండర్-17 ఫుట్‌బాల్ జట్ల ఎంపికల్లో జి.ఆదిలక్ష్మి ఎంపికైనట్లు వివరించారు. వీరంతా త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటారని పిఇటి ఎల్.పిచ్చయ్య తెలిపారు. ఎంపికైనవారిని పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ డి.చిట్టెమ్మబాబు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాస రెడ్డి, బి.బసవలింగయ్య, గ్రామస్తులు అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎం, పిఇటి తదితరులు

ఫుట్‌బాల్ జిల్లా జట్టుకు సత్తెనపల్లి జెడ్‌పి విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా ఫుట్‌బాల్ జుట్టుకు ఎంపికయ్యారు. గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో బుధవారం జరిగిన అండర్-17 ఎంపికల్లో సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. 10వ తరగతి విద్యార్థిని సయ్యద్ నజ్మా, వై.లహరీ ప్రియ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. 10-13 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పిఇటి కె.సునిత తెలిపారు. క్రీడాకారులను హెచ్‌ఎం జి.విజయకమల పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ ఖాజావలి, గ్రామస్తులు అభినందించారు.

కరాటేలో గుడ్‌షెపర్డ్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - వినుకొండ

గుంటూరులో ఇటీవల నిర్వహించిన సిఎం కప్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో వినుకొండ గుడ్‌షెపర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 17 మంది పాల్గొనగా అందరూ పతకాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ డాక్టర్ జి.ఇన్నారెడ్డి తెలిపారు. వీరిలో ఆరుగురు బంగారు పతకాలు, ఆరుగురు రజత పతకాలు, ఐదుగురు కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. కరాటే సాధన ద్వారా శారీరక ధృఢత్వంతోపాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ప్రస్తు కాలంలో బాలికలకు ఎంతో అవసరమని చెప్పారు. చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. తమ పాఠశాలలో క్రీడలతోపాటు సంగీతం, శాస్త్రీయ నృత్యంలోనూ శిక్షణిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.సునీత, కరాటే మాస్టర్ వెంకటేశ్వర్లు, పిఇటిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని లయోలా హైస్కూల్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ అండర్ -14, అండర్-17 బాలుర విభాగంలో గురువారం జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన వారు నూజివీడులో జనవరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సిహెచ్.కోటేశ్వరరావు తెలిపారు. ఎంపికలను వెల్లటూరు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బి.నాగేశ్వరరావు. పిఇటి, పీడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఖాదర్ మస్తాన్, సెక్రెటరీ స్వర్ణరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.కె.బాజీ, కె.రాజేష్, వినుకొండ జోన్ పీడీలు ఆర్.రాధాకష్ణమూర్తి, జి.బాల భాస్కర్, ఎం.వి సుబ్బారావు, అనురాధ, రూత్‌మేరీ, శైలజ, కోటిరెడ్డి పర్యవేక్షించారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శుక్రవారం 9 డిసెంబర్ 2022

నేటి నుండి యథావిధిగా తాగునీటి సరఫరా

ప్రజాశక్తి-గుంటూరు

సంగం జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్ లైన్ల పై ఏర్పడిన లీకుల మరమ్మతులు గురువారం పూర్తి అయ్యాయని, శుక్రవారం నుండి నగరంలో తాగునీటి సరఫరా యధావిదిగా జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం సాయంత్రం పాక్షికంగా, శుక్రవారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

11న రావి సాహిత్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు : డాక్టర్ రావి రంగారావు సాహిత్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ సభ 11వ తేదీన ఉదయం 10 గంటలకు గుంటూరు బ్రాడీపేట తాలూకా ఆఫీసు ప్రాంగణంలోని పెన్షనర్ల సంఘం భవనంలో నిర్వహిస్తున్నట్లు అమరావతి సాహితీమిత్రులు సంస్థ కన్వీనరు పింగళి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. 'ప్రమిద' సంపాదకులు బులుసు కామేశ్వరరావు సంపాదకత్వంలో వెలువడిన సంచికను ప్రముఖ సాహితీవేత్త రావెల సాంబశివరావు ఆవిష్కరిస్తారన్నారు. అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రముఖ సోషలిస్ట్ నాయకులు మోదుగుల పాపిరెడ్డి, సాహితీవేత్త అబ్దుల్ రజాహుస్సేన్, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు.

వర్సిటీ ఉద్యానవనాన్ని పరిశీలించిన విసి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని వర్సిటీ విసి పి రాజశేఖర్ గురువారం పరిశీలించారు. కూరగాయల మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి కరుణ, వర్సిటీ ఇంజనీర్ కుమార రాజ, డి ఈ ఈ జె.అప్పారావు, ప్రిన్సిపాల్ పి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

యుపిహెచ్‌సి నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. గురువారం 16వ డివిజన్, ఏటుకూరులో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్యకేంద్ర నిర్మాణ పనులు తనిఖీ చేసి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి రాష్ట్రంలో నూతనంగా అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. ప్రతి మండలానికి ఒక అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మిస్తున్నారు. ఈ హెల్త్ సెంటర్లలో 10 బెడ్లు ఉంటాయని, శస్త్రచికిత్సలు తప్ప మిగతా వైద్య సేవలు అన్ని అందిస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఎక్సరేలు కూడా తీస్తారన్నారు. హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తికావచ్చిందని, మిగతా పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ వాసు, ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, యర్రంశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు

రాష్ట్ర క్రీడలకు కొర్రపాడు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి- మేడికొండూరు : క్రీడాకారులు ఆత్మస్థైర్యం పెంపొందించుకొని గెలుపు దిశగా, రాణించాలని కొర్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జె రమేష్ అన్నారు. మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ బాల, బాలికలు అండర్ -17 ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. వీరికి గురువారం అభినందన సభ నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం గర్వించదగ్గ అంశమని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. కొర్రపాడు జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు ఈనెల 7న సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అండర్ -17 ఫుట్ బాల్ రాష్ట్రస్థాయి జట్టుకు పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ఈనెల 10న కడప జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ పెద్ద కరిముల్లాని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సింగపూర్ విశ్వవిద్యాలయంలో కెఎల్‌యు ఒప్పందం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : పరస్పర సహకారంతో విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన అవకాశాలను సృష్టించవచ్చునని కె.ఎల్.విశ్వవిద్యాలయం వైస్.చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధి వర్మ అన్నారు. గురువారం వడ్డేశ్వరంలోనీ కే ఎల్ విశ్వవిదద్యాలయంలోని తన చాంబర్ లో సింగపూర్ కు చెందిన నాన్యాంగ్ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం ప్రతినిధులతో సమావేశం అయిన అనంతరం వారు అనేక అంశాలను పొందుపరిచిన అవగాహనా ఒప్పంద పత్రాలపైన సంతకాలు చేశారు. ఈ సందర్భంగా నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్.టి.యు-సింగపూర్) డైరెక్టర్ డాక్టర్ బి.వి.ఆర్ చౌదరి కె.ఎల్.విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని సందర్శించారు. కె.ఎల్.విశ్వవిద్యాలయం వైస్.చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధి వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహనా ఒప్పంద పత్రాలలో పొందు పరిచిన అంశాల గురించి వివరించారు. కె.ఎల్.యులో ఎం.బి.ఎ ఎంచుకున్న విద్యార్థులు ఎన్.టి.యులో కూడా ఒక సెమిస్టర్ లేదా ఒక సంవత్సరం పాటు విద్యను అభ్యసించవచ్చునని అన్నారు. ఎన్టీయు (సింగపూర్) అధ్యాపకులు కె.ఎల్.యు విద్యార్థులకు వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్‌లో బోధించడంతో పాటు హైదరాబాదు, విజయవాడలోని కెఎల్.యు ఎంబిఎ కళాశాలలో బలమైన పరిశోధన సంయుక్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం, ఏటా హైదరాబాద్, విజయ వాడలతో పాటు సింగపూర్ లో కూడా ఉమ్మడి సమావేశాలు , వర్క్ షాప్‌లు లేదా పరిశ్రమల పరస్పర కాలపరిమితులను ఏర్పాటు చేసుకోవడం వంటివి ఈ అవగాహనా ఒప్పందం అమలులోకి వచ్చిన నాటి నుండి కొనసాగుతాయని తెలిపారు. దీని వలన విదేశాలలో ఉండి ఆన్ లైన్ కోర్సులు చేస్తున్న వారికి ఇది సదవకాసంగా తెలిపారు. 45 రోజుల ఇంటర్న్‌షిప్ ల తో పాటు ఉమ్మడి పరిశోధనలు, ఆవిష్కరణల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో కె.ఎల్.విశ్వవిద్యాలయం వైస్.చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధి వర్మ , ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్ , రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు కెఎల్‌యులో గణిత అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కెఎల్ విశ్వవిద్యాలయంలోని గణిత విభాగం రెండవ అంతర్జాతీయ సదస్సును డిసెంబర్ 9,10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆ విభాగం అధినేత డాక్టర్ బి.వి.అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సుకు దేశ విదేశాల నుండి గణిత శాస్త్ర వేత్తలు, నిపుణులు, పరిశోధన విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. గణిత శాస్త్ర పరిశోధనలో, ఇతర ఇంజనీరింగ్ విభాగాలలో రూపొందించిన పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శాస్త్ర మరియు సాంకేతిక విభాగం, సైన్స్ సిటీ ఆఫ్ ఎపి విభాగాల వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్టసారధివర్మ , ప్రొఫెసర్ ,వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే కార్మికులకు హక్కులు

సిఐటియు తెనాలి మహాసభలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - తెనాలి : ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను కాపాడుకోగలమని సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అన్నారు. సిఐటియు తెనాలి ప్రాంత 9వ మహాసభ మంగళగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. . ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఠా వర్కర్స్ కు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, మాట్లాడుతూ కార్మిక కర్షిక అనంతరం నూతన తెనాలి ప్రాంతీయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కే రవికుమార్, ఎస్.కె హుస్సేన్ వలి, ఉపాధ్యక్షులుగా గండికోట వెంకటసుబ్బయ్య, మంద్రు మరియమ్మ, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వరరావు, ఏవిఎన్ కుమారి, కోశాధికారిగా పి జోనేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న వై.నేతాజీ

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - తాడేపల్లి

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ విమర్శించారు. గురువారం సిఐటియు తాడేపల్లి పట్టణ మహాసభ సిహెచ్ భుజంగరావు అధ్యక్షతన ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో జరిగింది. నేతాజీ మాట్లాడుతూ, నాలుగేళ్ల లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను ప్రశ్నించే హక్కు లేకుండా మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి మరో స్వాతంత్ర్యపోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. పాలకవర్గాలు అవలంభిస్తున్న విధానాల వల్ల నిర్మాణ కార్మికులతో పాటు 54 రకాల వృత్తులు చేస్తున్న వృత్తిదారులకు పనుల్లేకుండాపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. సభలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, కోట బాబూరావు, లక్ష్మి, సుజాత, వెంగమ్మ, శ్యామల, శౌరి, శీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు తాడేపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా సుజాత, వి. దుర్గారావుతో పాటు 23 మందితో పాటు నూతన కమిటీ ఏర్పాటైంది.

ప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

బాలనాగమ్మ సినిమాకు విశేష స్పందన

ప్రజాశక్తి-తెనాలి : శకపురుషుని శతజయంతి పేరిట నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో గురువారం ప్రదర్శించిన బాల నాగమ్మ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన అభిమానులు విశేషంగా చిత్రాన్ని తిలకించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో రోజుకో కళాకారుడుని సత్కరిస్తున్న సంగతి తెలిసిందే. దానిలో బాగంగా ప్రముఖ పౌరాణిక రంగస్థల నటుడు కొండముది ప్రసాద్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు మువ్వల శ్రీనివాసరావు, తాడేపల్లి మహేష్‌కుమార్, కె.రమేష్, పాదర్తి వెంకట్, కె.రవికిషోర్ సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఎం.రాఘవరావు, డి.శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్ రియాజ్ పాల్గొన్నారు.

జిమ్ సెంటర్ పరిశీలిస్తున్న విసి తదితరులు

వర్సిటీలో ఆధునిక జిమ్ సెంటర్

ప్రజాశక్తి - ఏ ఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక జిమ్ సెంటర్‌ను వర్సిటీ విసి పి రాజశేఖర్ గురువారం ప్రారంభించారు. రూసా నిధుల నుండి రూ.19 లక్షలతో ఈ జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 2 అవుట్ డోర్ షటిల్ కోర్ట్ లను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి. కరుణ, ఓ ఎస్ డి సునీత, పి. జాన్సన్, ఇంజనీర్ కుమార రాజ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి క్యాంటీన్

జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ, కలెక్టర్

ప్రజాశక్తి-నరసరావుపేట

పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. గురువారం ఈ క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమయపాలన , సౌకర్యార్థం కోసం ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాల పునర్విభజన తర్వాత కొన్ని వసతుల లేమితో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరంగా ఉండేందుకు, మంచి వాతావరణంలో అందరికి అందుబాటులో ఈ పోలీస్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు సహకరించిన అదనపు ఎస్పీలు బిందుమాధవ్, రామ చం ద్రరాజు, ఎఆర్ డిఎస్పీ చిన్నకృష్ణ, పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫుడ్ కోర్ట్ పోలీస్ సిబ్బంది కోసం ఏర్పాటు చేశారని, త్వరలో ఎస్పీ, కలెక్టర్ కార్యా లయాల సమ న్వయంతో సిబ్బందితో పాటు వివిధ పను లపై కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం మరో క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.

కేన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చు

ప్రజాశక్తి- నాదెండ్ల

నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో గురువారం క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా డిఎంహెచ్వో జి.శోభారాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఈ క్యాన్సర్ స్కిన్ టెస్ట్ ను చేయించు కోవ డం వలన క్యాన్సర్ ను ముందుగానే గుర్తించవచ్చని వెంటనే దాన్ని సంబంధిం చిన ట్రీట్మెంట్ తీసు కోవడం వల్ల ఎక్కువ మేలు జరుగుతుందని తెలిపారు మండల స్థాయిలో మొత్తం 291 మందికి జనరల్ లోకి 152 మందికి స్కానింగ్ పరీక్షలు నిర్వ హించినట్లు తెలిపారు. వైద్యులు ప్రియాంక ,సాయి శ్వేత , ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టరు నెహ్రు పాల్గొన్నారు.

'నాడు-నేడు' అమలులో పల్నాడు అగ్రగామి : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నాడు - నేడు పథకం అమలులో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం దక్కించుకుందని గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రకటించారు. నూతన విద్యా విధానం జిల్లా లో తప్పని సరిగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాడు - నేడు పథకం ద్వారా అమలు అవుతున్న విద్యా శాఖ పనులు, విద్యా విధానం అమలు తదితర అంశాలలో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మరింత సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన 5040 ట్యాబ్ లను జిల్లా లోని 28 మండలాలకు కలెక్టర్ కేటాయించారు. ఒక్కో మండలానికి 180 ట్యాబ్ లను పంపిణి చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఆదేశించారు. పల్నాడు కలెక్టరేట్ లో ట్యాబ్ ల్లో 'బైజూస్ యాప్' ను కలెక్టర్ ఇన్‌స్టాల్ చేశారు.

ఎన్ఆర్ఐ తోడ్పాటు.. ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - నూజెండ్ల

ఎన్నో ఏళ్లుగా మండలంలోని తిమ్మాపురం గ్రామస్తులు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో నెలకొన్న ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రకాశం జిల్లా ఉల్లగల్లుకు చెందిన జిల్లెల్లమూడి వెంకట్ సహృదయంతో ముందుకొచ్చారు. అమెరికాలో స్థిరపడ్డ వెంకట్ తానా ఫౌండేషన్ సభ్యుడు. జన్మభూమి రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో సమీప గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేయడం మొదలుపెట్టారు. ఇందులో భాగంగా మండలంలోని తిమ్మాపురంలో రూ.8 లక్షల తానా నిధులతో మంచి నీటి శుద్ధి పథకంను అతని తల్లిదండ్రులు తిరుపతయ్య, గోవిందమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్‌కు తిమ్మాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రుల పేరుమీద ఆర్వో ప్లాంట్ ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని వెంకట్ తెలిపారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక సుభానినగర్‌లో ఏర్పాటు చేసిన ఈజ్ తిమామ్ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు జ్ఞానేశ్వర ఫౌండేషన్ సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్య్ర కమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు అందజేసినట్లు చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వైద్యం,విద్య అందాలన్నదే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జె.సుబ్బారావు, నాదెండ్ల మండల వైసిపి అధ్యక్షులు జి.శ్రీనివాసరెడ్డి, షేక్ కరిముల్లా, మొబిన్, మస్తాన్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో టిఎఎస్ నిర్వహణ

ప్రజాశక్తి-యడ్లపాడు

యడ్లపాడులోని పాఠశాలలో, గోపాలపురంలోని ఎంపిఎ ఈఎల్ఈ పాఠశాలలో ట్రాన్స్‌మిషన్ అసెస్‌మెంట్ సర్వే (టిఎఎస్) బుధ, గురువారాల్లో నిర్వహించారు. డాక్టరు ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వేలో ఒకటి, రెండు తరగతుల పిల్లలకు ఫైలేరియా, రాపిడ్ టెస్టు లను స్థానిక పాఠశాలలో 8 మందికి, గోపాలపురం పాఠశాలలో 15 మందికి నిర్వహించారు. పరీక్షలు చేసిన వారందరికి 'నెగెటివ్' వచ్చింది. ఆయా చోట్ల జరిగిన టిఎఎస్‌లో చిలకలూరిపేట సబ్ యూనిట్ నుండి ఎస్‌యుఒ ఆర్‌సిహెచ్ నారాయణ, హెచ్ఎస్ ఎస్‌వి చలమారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ బిఎస్ కోటేశ్వరరావు, ఎస్‌కె జిలాని, యడ్లపాడు నుంచి హెచ్ఎస్ రాజశేఖర్, ఎఎన్ఎం పార్వతి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, గోపాలపురం సబ్ యూనిట్ స్టాఫ్, ఎఎన్ఎం థామసమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విచ్చలవిడిగా మాదకద్రవ్యాలు

తెలుగు యువత ఆందోళన

ప్రజాశక్తి- నరసరావుపేట

రాష్ట్రంలో డ్రగ్స్, హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు విక్రయించే మాఫియా విచ్చలవిడిగా ఉందని, దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యమేనని తెలుగు యువత పార్లమెంటరీ అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి విమర్శించారు. స్థానిక టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటిరెడ్డి మాట్లాడుతూ పాడి పంటలకు ప్రసిద్ధిగాంచిన ఆంధ్ర రాష్ట్రాన్ని, నేడు గంజాయికి అక్రమ మద్యం వ్యాపారాలకు నిలయంగా మార్చిన ఘనత వైసిపికే దక్కుతుందని విమర్శి:చారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం యువతను మత్తుకు దురాలవాట్లకు పాల్పడే విధంగా చేస్తోందని, ఇది పూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపించారు. వైసిపి నేత విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో మన్యం, ఏజెన్సీ ప్రాంతాల్లో 12 వేల ఎకరాలలో గంజాయి సాగు జరుగుతోందని దేశంలో ఎక్కడ గం జాయి దొరికిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయన్న విషయం కేంద్ర ప్రభుత్వ నివేదికలు చెబు తున్నాయన్నారు. రాష్ట్రంలో తయారైన కల్తీ మద్యంతో అమాయక ప్రజలు అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు. వైసిపి పాలనలో ఏ ఒక్క సామాజిక వర్గం సంతోషంగా లేదని, ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలన ఇలాగే కొన సాగితే రాబోయే తరాల వారికి భవిష్యత్తు ఉండదన్నారు. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కార్యనిర్వాహక కార్యదర్శి పి.శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కో ఆర్డినేటర్ పి.వెంకట్రావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కె.నాగసుధీర్, అధికార ప్రతినిధి షేక్ మొహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి పెరిగితే వ్యాధులు తప్పవు

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఎస్‌డిజి శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, సర్పంచ్, ఉపాధ్యాయులకు , అంగన్వాడి టీచర్స్, గ్రామ సచివాలయం, ఉద్యోగులకు మానసిక ఒత్తిడి స్థాయి విపరీతంగా పెరిగితే వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ వివరించారు. ఉరుకుల పరుగుల జీవితం వలన మానసిక ఒత్తిడి స్థాయి విపరీతంగా పెరిగితే హృద్రోగాలు, డయాబెట్స్, డిప్రెషన్, అల్జీమర్స్, క్యాన్సర్, హార్మోన్ కార్టిసాల్ లెవెల్స్ విపరీతమైన హెచ్చుతగ్గులకు గురికావడం వంటి వ్యాధుల బారినపడక తప్పదని అన్నారు. మనలో ప్రతిఒక్కరూ డేటుడే స్ట్రెస్ కు విపరీతంగా లోనవుతూ అసంతృప్తిగా జీవనం గడుపు తున్నారని చెప్పారు. కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశ ప్రజల్లోనూ ఈ ఒత్తిడి స్థాయిలు బాగా పెరిగాయన్నారు. మనసును వీలైనంత ప్రశాంతంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిజికల్ యాక్టివిటీ పరంగా, తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, స్ట్రెస్ తగ్గడానికి ధ్యానం, యోగ, నిద్ర, సాత్విక ఆహారము తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ట్రైనింగ్ ఇన్‌ఛార్జ్, ఎంపీడీవో వెంకటరెడ్డి, అంగన్వాడీ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తున్నారు : టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పండరీపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బి.సి సంఘ నాయకులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నేత, రాష్ట్ర కార్యదర్శి బి.సుబ్బారావు మాట్లా డుతూ బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తు 'ఇదేం ఖర్మ మన బిసిలకు' అన్నారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ మాట్లాడుతూ విదేశీ విద్య పథకాన్ని పూర్తిగా నీరు గార్చారని, ఉద్యోగావకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు ఉపాధి నిమిత్తం తరలిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండి పడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బీసీలకు ఇచ్చిన హామీలను నిల బెట్టుకునేందుకు ఉన్న సమయాన్ని ఉపయోగించు కో వాలన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ(దాసరి) సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపా కుల అప్పారావు మాట్లాడుతు తెలుగుదేశం ప్రభుత్వం చేసినట్లుగా బీసీ లకు సంక్షేమ పథకాలు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయలేద న్నారు. 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి నిధులు, వి ధులు లేవని, చైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోవడానికి కనీసం కార్యా లయాలు, కుర్చీలు కూడా లేవని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాధికారిక సమితి అధ్యక్షుడు చింతకాయల వెంకట కోటేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ సాధికారసమితి డైరెక్టర్లు దామర్ల మనోహర్ నరవర్యబాలాజీ సింగ్, ఒంటి పులి వెంకట్ , నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దండి గిరి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి డీఎస్పీ గా ఆదినారాయణ

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి డిఎస్పీగా బి. ఆదినారాయణ నియమితులయ్యారు.ఈ మేరకు డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు . విజయవాడ సిసిఎస్ లో డిఎస్పీ గా పనిచేస్తున్న ఆదినారాయణ ను సత్తెనపల్లి డిఎస్పీ గా నియమించారు.ఇప్పటి వరకు ఇక్కడ డిఎస్పీ గా పనిచేసిన ఆర్ విజయభాస్కరరెడ్డి ని మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్ లో రిపోర్ట్ చేయాలని డిజిపి ఆదేశించారు. డిఎస్పీ ఆదినారాయణ గతంలో సత్తెనపల్లి రూరల్ సీఐ గా పని చేస్తున్నారు. పదోన్నతిపై గుంటూరు ఇంటిలిజెన్స్ డిఎస్పీ గా పనిచేస్తూ విజయవాడ సిసిఎస్ కు బదిలీ అయ్యారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

విటంరాజుపల్లిలోని బాలాజీ ఐ.టి.ఐ. కళాశాల స్థాపించి ఇరవై ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సంకురాత్రి ఫౌండేషన్ సౌజన్యంతో ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉచిత వైద్య శిబిరంను కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షేక్ ఇమ్రాన్ గురువారం తెలిపారు. బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కళాశాల విద్యార్థులు , వినుకొండ నియోజకవర్గంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. జయంతి హాస్పిటల్ కాకాని సురేందర్ (ఎమ్మెస్ జనరల్) , శ్రీ సాయి హాస్పిటల్ సాయి ప్రేమ్ ఎమ్మెస్ ఆర్థో, గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్, మరి కొంతమంది వైద్యుల ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సభలో మాట్లాడుతున్న విసి. రాజశేఖర్

వర్సిటీలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, విసి రాజశేఖర్

మనుషులందరూ సమానమే..

- ప్రపంచ మానవ హక్కులపై అవగాహన ర్యాలీలో వర్సిటీ విసి రాజశేఖర్

ప్రజాశక్తి-ఎఎన్‌యు

మనషులందరూ సమానమేనని, అందరినీ గౌరివించడం మన బాధ్యత అని వర్సిటీ విసి రాజశేఖర్ అన్నారు. గురువారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ క్లబ్, హ్యూమన్ రైట్స్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో విసి పి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అబ్దుల్ కలాం విగ్రహం నుండి డైక్ మెన్ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్‌లో జరిగిన సభకు సరస్వతి రాజ్ అయ్యర్ అధ్యక్షత వహించారు. విసి తన ప్రసంగాన్ని డ్రైవర్లు, పని మనుషులు, శానిటేషన్ వర్కర్లు తదితరులను గౌరవించాలని వారికి ఆ హక్కు ఉందన్నారు. లింగ వివక్షత కూడా ఉండరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రర్ బి. కరుణ కో-ఆర్డినేటర్ సరస్వతి రాజ్ అయ్యర్ , హెచ్ఆర్సీ ప్రొటెక్షన్ ఛైర్మన్ అండ్ ప్రెసిడెంట్ అబ్దుల్ మునాఫ్, హెచ్ఆర్‌సిపి జాతీయ మహిళా అధ్యక్షురాలు ఏవి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు యుపిహెచ్‌సి వైద్యాధికారిగా అనూష

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఆత్మకూరు గణపతి నగర్ డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా డాక్టర్ పి. అనూష గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు అడవి తక్కెళ్ళపాడు యుపిహెచ్‌సి వైద్యాధికారిణిగా పనిచేస్తున్న ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆరోగ్య కేంద్రంలో పర్మినెంట్ వైద్యులు లేకపోవడం వల్ల రోగుల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో వార్తా కథనాలు వెలువడటంతో అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రంకు పర్మినెంట్ వైద్యాధికారిణిగా డాక్టర్ పి అనుషాను నియమించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆరోగ్యకేంద్రం పనిచేస్తుందని, రోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

ఓటరు జాబితా తప్పుల సవరణలపై సమిష్టి కృషి

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-తెనాలి

ఓటరు జాబితాలో తప్పులు, సవరణలపై సమిష్టిగా కృషి చేయాలని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. గురువారం తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలు, వాటిపై అభ్యంతరాలపై వివిద రాజకీయ పార్టీల ప్రతినిదులతో సబ్ కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. తొలుత తహశీల్దార్ కె.రవిబాబు సమావేశం ఉద్దేశాన్ని, ఓటరు నమోదుకు, మార్పులు చేర్పులకు వచ్చిన దరఖాస్తుల వివరాలను వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా సవరణలు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.జస్వంతరావు, సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, టిడిపి నాయకులు టి.హరిప్రసాద్, సిపిఐ నాయకులు బి.కృష్ణ, కాంగ్రెస్, జనసేన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రెయినేజి నిర్మాణాలు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి రూరల్

మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చినకాకాని గ్రామం 2వ వార్డులో తోట జవహర్ బాబు ఇంటి వద్ద నుండి గుర్రం పాపారావు ఇంటి వరకు, స్వామి ఇంటి వద్ద నుండి కొండలరావు ఇంటి వరకు సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలు కోరారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ శారదా దేవికి, చిన కాకానిలోని సచివాలయంలో అధికారికి వినతిపత్రం సమర్పించారు. సీసీ రోడ్డు లేకపోవడం వల్ల వర్షం పడితే నడిచేందుకు కూడా అవకాశం లేక వృద్ధులు పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు పోయే దారి లేక దుర్గంధం వెదజల్లి దోమలతో అంటు వ్యాధుల బారిన పడుతున్నామని అన్నారు. తమ ఇబ్బందుల్ని ధృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్డు,డ్రెయినేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గండికోట బాబు వరప్రసాద్, జి శ్రీను, జి సతీష్, ఐ వెంకట్,ఎన్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మిర్చి పైరులో తామర పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి- మేడికొండూరు

మిర్చి పంటలో నల్ల తామర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని ఉధ్యానవన శాఖ శాస్త్రవేత్తలు అన్నారు. గురువారం మిర్చి పంటలో పురగున నివారణకు క్షేత్రస్థాయిలో రైతులకు, శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మందపాడు, సిరిపురం, గ్రామాలలో జరిగింది. శాస్త్రవేత్తలు డాక్టర్ డి టిహెచ్ సింగ్, డాక్టర్ వి శ్రీధర్ రైతులతో మాట్లాడుతూ నల్ల తామర పురుగు నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలిపారు. సిఫారసు చేసిన రసాయన మందులను వారం రోజుల వ్యాధులు మార్చి, మార్చి పొలమంతా పిచికారి చేయాలని తెలిపారు. వెళదామన పురుగు సమగ్ర యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పంట మార్పిడి చేయాలని, పచ్చి రొట్టెలను వేసి భూమిని కలియ దున్నాలన్నారు. పంట పొలం చుట్టూ రెండు నుండి మూడు వరసలలో రక్ష పంటగ జొన్న లేదా మొక్కజొన్న పంటను వేసుకోవాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో జెమినీ వైరస్, లద్దె పురుగు కూడా అక్కడక్కడ కనిపిస్తుందని తెలిపారు. బెంగళూరుకు చెందిన భారత ఉద్యాన పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఐపీఎం కిడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి నరేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎన్ సుజాత, పి రామాంజనేయులు, ఆత్మ పి డి ఓ వీరబాబు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం గ్రామంలో అవగాహన చేస్తున్న శాస్త్రవేత్తలు

విద్యార్థుల్లో నైపుణ్యాలను పరీక్షిస్తున్న ఎంఇఓ శోభాచంద్

పలకా బలపమే తొలి గురువు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పలక బలపమే చిన్నారులకు తొలి గురువు అని పొన్నూరు మండల ఎంఇఓ రుద్రపాటి శోభాచంద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్లలూరు ఎంపిపి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే అక్షరాలు దిద్దించారు. అనంతరం పాఠశాలలో సదుపాయాలు పరిశీలించారు. మధ్యాన భోజనం నాణ్యతను పరీ క్షించారు. భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు,డైరీలు తనిఖీ చేశారు .పాఠశాల ఆవరణలో పారిశుధ్యం, టాయిలెట్ మెటీరియల్ వినియోగం వివరాలు చూసారు. పిల్లలకు ఐరన్ టాబ్లెట్ పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పి దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట వేంకటేశ్వర్లు

ఘంటసాలకు ఘన నివాళి

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

సినీ నేపథ్య గాయకులు ఘంటసాల శత జయంతి సందర్భంగా నిడుబ్రోలు జడ్‌పిహై స్కూల్లో ఘంటసాల చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల సాంస్కృతిక వేదిక పై జాతీయ నాయకుడు కోట వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ ఎన్నో దేశ భక్తి పాటలను అలపించి, స్వాతంత్ర్య సంగ్రామానికి కళా సేవా చేసిన మహా మనిషి ఘంటసాల అన్నారు. భగవత్ గీతం అలపించి అజరామంగా నిలిచిన వ్యక్తి ఘంటసాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.హెచ్.నాగేశ్వరరావు, ఎస్.భావన్నారుషి, ఎస్.కోటి రెడ్డి,షేక్.గ ఫుర్ విద్యార్థులు పాల్గొన్నారు.

12న స్వర్ణపాశనం

ప్రజాశక్తి-తెనాలి

డాక్టర్ వెంకటమహేశ్వరి

ఈనెల 12న పుష్యమి నక్షత్రం రోజున ప్రాచీన ఆయుర్వేద వైద్యంలో చెప్పబడే స్వర్ణపాశనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వశిష్ట ఆయుర్వేద హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ వి.వెంకట మహేశ్వరి గురువారం తెలిపారు స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డులోని హాస్పిటల్‌లో నిర్వహించే కార్యక్రమంలో ఆరు నెలల నుంచి 16 సంవత్సరాల్లోపు పిల్లలకు స్వర్ణపాశనం వేయబడుతుందన్నారు. స్వర్ణ పాశనం ఓ వ్యాక్సిన్ వంటిదని, పిల్లలో రోగనిరోధక శక్తిని, మేధాశక్తి, జీర్ణశక్తిని పెంపొందిస్తుందన్నారు.అలాగే పిల్లల్లో పుట్టకతో వచ్చే అటిజం, వివిద రకాల ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

ఫెన్సింగ్ క్రీడలో డ్యానీ, చరణ్‌రాజ్ ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

డ్యానీ, చరణ్‌రాజ్‌ను అభినందిస్తున్న మేయర్

గుంటూరు నగరానికి చెందిన డ్యానీ, చరణ్ రాజ్ ఈనెల 5, 6 తేదీలలో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్తాయి పోటీలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ గెలిచి, జాతీయ స్తాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ ఫెన్సింగ్‌లో జాతీయ స్థాయిలో రాణించి నగరానికి మంచి పేరు తేవాలని అన్నారు. అండర్ 12, 14లలో అనేక పోటీలలో పాల్గొని ఎన్నో మెడల్స్ గెలుపొందటం అభినీయమని, జాతీయ స్తాయి పోటీలలో రాణించి, గోల్డ్ మెడల్ సాధించాలని మేయర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కోచ్ సంగీత బాబు, డ్యాని జోస్ రాజ్, విద్యార్థి తండ్రి రత్నరాజ్ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

11న జెవివి చెకుముకి సైన్స్ సంబరాలు

విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో జెవివి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపిచ్చారు. గురువారం పిడుగురాళ్ల లో లక్ష్మణరావు మాట్లాడారు. డిసెంబర్ 11వ తేదీన పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్నాడు జిల్లా చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా చెకుముని సైన్స్‌సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లా వ్యాపితంగా 50 టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పధం, ప్రశ్నించే తత్వాన్ని పెంచడం జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దశ్యమని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించిన తరువాత జనవరి రెండవ వారంలో కడపలో రాష్ట్ర స్థాయి చెకుముని సైన్స్ సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలని కెఎస్ లక్ష్మణరావు, తదితరులు పోస్టర్ ఆవిష్కరించారు.

చెస్‌లో హిందూ ఫార్మసీ కాలేజి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

చెస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులతో చైర్మన్ జూపూడి రంగరాజు తదితరులు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజి 'ఫార్మా.డి' విద్యార్థినులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన అంతర కళాశాల మహిళా చెస్ పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు. ఈ నెల 2, 3 తేదీలలో లాం చలపతి ఫార్మసీ కళాశాలలో జరిగిన పోటీలలో తమ కళాశాల ఫార్మా.డి నాలుగవ సంవత్సరం విద్యార్థిని ఎం. తులసిలక్ష్మి నేతత్వంలో పాల్గొని చదరంగం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకొన్నారని అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న ఫార్మా.డి విద్యార్థినులు సాయి వర్ధిని, ఎం. సూర్యతేజశ్రీ , పి.చంద్రిక, డి.గాయత్రి, కె.రేణుకలను కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య , హెచ్‌ఓడి జి.సదాశివరావు, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సిహెచ్ అజిత్‌బాబు విజేతలను అభినందించారు.

తైక్వాండో జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

ఎంపికైన జిల్లా జట్టుతో పీడీలు, కోచ్‌లు

గుంటూరు జిల్లా అండర్-19 తైక్వాండో జిల్లా జట్టు ఎంపికలు గురువారం స్థానిక బిఆర్ స్టేడియంలో పీడీలు వై.పెద్దబ్బాయి, జి.నరసింహారావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపికల్లో బాలురు విభాగంలో విజ్ఞాన్ కాలేజి విద్యార్థి పి.పవన్, ఎస్ఎస్ఎన్ కాలేజి విద్యార్థి టి.యశ్వంత్‌రాయ్ శ్యామ్, బాలికల విభాగంలో ఎస్ఎస్ఎన్ కాలేజి విద్యార్థిని మనోజ్ఞ, గుంటూరు ఎస్ఆర్ కాలేజి విద్యార్థి కళాజ్యోత్స్న, వేదశ్రీ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కోచ్ రవిశంకర్, ఎస్‌కె.ఖాదర్‌భాష, కె.రోహిత్ పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్టు ఈనెల 24, 25 తేదీల్లో కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

డెల్టా రైతుల్లో మాండూస్ అలజడి

పంట చేతికొచ్చే వేళ వర్షసూచనతో ఆందోళన

ప్రజాశక్తి-తెనాలి

ఆరుగాలం శ్రమించిన రైతు ఆవేదన వర్ణనాతీతంగా ఉంది. పంటచేతికొచ్చే వేళ వాతావరణం రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తరుముకొస్తున్న 'మాండూస్' తుపాను ప్రభావంతో వాతావరణ శాఖ వర్షసూచన చేయటంతో రైతుల్లో కలవరం మొదలైంది. డెల్టా ప్రాంతంలో రైతుల్లో అలజడి రేపుతున్న అకాల వర్షసూచన వివరాలిలా ఉన్నాయి.

నేలపాడులో వరి కోత కోస్తున్న యంత్రం

వరిసాగులో డెల్టా ప్రాంతం కీలకమన్న సంగతి తెలిసిందే. డెల్టా పరిధిలో తెనాలి సబ్ డివిజన్ ప్రాంతంలో దాదాపు 95 వేల ఎకరాల్లో వరిసాగులో ఉంది. దీనిలో తెనాలి మండల పరిధిలో దాదాపు 17,500 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించిన రైతు ఆశ తీరేవేళ కోతలు ప్రారంభమయ్యాయి. మొత్తం మీద 15 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. మిగిలిన పొలాలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సమయంలో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా బలపడుతోందని, చిత్తూరు వైపు కదులుతోందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఫలితంగా డెల్టా ప్రాంతంలో కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హెచ్చరించటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ సమయంలో వాతావరణంలో మార్పులతో గాలులు వీచినా నష్టమేనని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వరికోతలు పూర్తిగా యంత్రాల ద్వారానే సాగుతున్నాయి. గతంలో మాదిరిగా కోత కోసి ఆరబెట్టి, కుప్ప పెట్టి, నూర్చే పరిస్థితులు లేవు. కోత కోస్తున్న సమయంలోనే గింజలు కూడా దిగుమతి వస్తోంది. వెంటనే గోతాల్లోకి ఎక్కించేసి విక్రయించటమే తరువాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వర్షం రైతుకు తీవ్ర నష్టం కలిగిస్తుందని రైతులు, వ్యవసాయాధికారులు అంటున్నారు.

భారీ వర్షం పడితే నిండా మునిగినట్లే

మేకల చిట్టిబాబు, కౌలు రైతు, తెనాలి

వరికోతలు యంత్రాల సాయంతో ఊపందు కుంటున్నాయి. అయితే తుపాను ప్రభావతంతో ఇప్పుడిప్పుడే వాతా వరణంలో మార్పు వస్తోంది. ఈ పరిస్థితుల్లో ఒక మోస్తరు జల్లుతో ప్రమాదం ఉండదు కాని, భారీ వర్షం కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఈదులు గాలులు వీచినా ప్రమాదమే. ఎందుకంటే యంత్రాలతో సాయంతో కోతలు జరుగుతున్న నేపధ్యంలో వరి పడిపోతే కోతకు సాధ్యపడదు. పైగా గింజలు రాలిపోతాయి.

కోతలు 10 శాతమే పూర్తి.. ఇప్పుడు వర్షంతో నష్టమే

జి.ప్రేమ్‌సాగర్, మండల వ్యవసాయాధికారి, తెనాలి.

మండల పరిధిలో దాదాపు ఏడువేల హెక్టార్లలో వరి సాగులో ఉంది. అంతా దాదాపు కోతకు సిద్దంగా ఉంది పదిశాతం కోతలు పూర్తయ్యాయి. మిగిలింది కూడా కోత కోయాల్సిన తరుణం. ఈ సమయంలో వర్షం రాకూడదనే కోరుకుంటున్నాం. ఎందుకంటే పంట చేతికందే దశలో వర్షం రైతులకు నష్టమే. వర్షసూచనతో రైతులు కూడా ఆందోళనలో ఉన్నారు.

ఎన్ఇపితో పేదలకు విద్య దూరం

ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా మహాసభలో మాజీ జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎన్ భావన్నారాయణ

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-2020 వల్ల విద్య ప్రైవేటీకరణ మరింత పెరుగుతుందని, పేద వారికి భవిష్యత్‌లో విద్య భారం అవుతుందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా 47వ మహాసభ గురువారం బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో జిల్లా అధ్యక్షులు బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భావన్నారాయణ మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణతో పాటు, కాషాయికరణ, కేంద్రీకరణ పెరుగుతుందన్నారు. ఇప్పటికే ఎపిలో ఎన్ఇపి పేరుతో ప్రాథమిక తరగతుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేస్తూ, ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రం విద్యార్థుల్లో మత పరమైన విద్వేషాలు రెచ్చ గొట్టేందుకు పాఠ్యాంశాలలో అనేక మార్పులు చేస్తుందని, నూతన విద్యా విధానం అమలైతే మత ఘర్షణలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. సిలబస్ రూపకల్పనలో కేంద్రం పెత్తనం పెరుగుతుందని, రాష్ట్రాల హక్కులు, స్థానిక పరిస్థితులకు చోటు ఉండదన్నారు. కావున విద్యార్థులు చదువుతోపాటు, చదువులో వచ్చే సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుప ునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యలో మార్పుల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శిం చారు. ఉన్నత విద్యలో అనేక మార్పుల వల్ల డిగ్రీ చదివే విద్యార్థుల సంఖ్య తగ్గిందని, ఉన్నత విద్యలో ఎఫ్ఆర్ఎస్ ఇంటెర్న్‌షిప్ డిగ్రీ, ఆన్లైన్ ప్రవేశాలు పీజీ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వల్ల ఉన్నత విద్య చదివే విద్యార్థుల సంఖ్య ఎపిలో బాగా తగ్గిందన్నారు. కేంద్రం ఏకపక్షంగా తెచ్చిన ఎన్ఇపి అమలులో ముందుందని విమర్శిం చారు. మహాసభల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగూర్‌బి, జిల్లా సహాయ కార్యదర్శి రూపస్, సుధీర్, సుచరిత, యశ్వంత్, ప్రశాంతి భరత్, చందు తదితరులు ప్రసంగించారు. మహాసభలో తొలుత సంఘ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు బాలాజీ, విద్యార్థులు అవిష్కరించారు.

జెండా ఆవిష్కరణలో విద్యార్థులు, నాయకులు

18 మందితో నూతన కమిటీ

జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా ఎం.బాలజీ, ఎం.కిరణ్

మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.బాలాజీ, ఎం కిరణ్ ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎస్.కె.నాగూర్‌బి, జిల్లా సహాయ కార్యదర్శిగా రూపస్, సుధీర్, అష్రాఫ్, సుచరిత సహా18 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.